# 75- జనాజా నమాజులో ఏమి చదవాలి

**సూరె ఫాతిహ చదవాలిః**

عن طلحة بن عبد الله بن عوف رحمه الله قال: **((صليت خلف ابن عباس ﵄ على جنازة فقرأ بفاتحة الكتاب، قال: لتعلموا أنها سنّة))**

నేను ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హు వెనుక ఒక జనాజా నమాజు చేశాను. అతను అందులో సూరె ఫాతిహా చదివి 'ఇది ప్రవక్త ﷺ సాంప్రదాయం అన్నది మీకు తెలియాలని (నేను శబ్దంతో చదివాను)' అని చెప్పారు. (బుఖారి).

**జనాజా నమాజులో దుఆః**

عن عوف بن مالك ﵁ قال: صلى رسول الله ﷺ على جنازة، فحفظت من دعائه وهو يقول: **(( اللهمّ اغفر له، وارحمه، وعافه، واعف عنه، وأكرم نزله ووسّع مُدخله، واغسله بالماء والثلج والبرد، ونقّه من الخطايا كما نقيت الثوب الأبيض من الدنس، وأبدله دارا خيرا من داره، وأهلا خيرا من أهله، وزوجا خيرا من زوجه، وأدخِله الجنة، وأعِذه من عذاب القبر. أو من عذاب النار. قال: حتى تمنّيت أن أكون أنا ذلك الميت))**

ఔఫ్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు కథనం: ప్రవక్త ﷺ ఒక జనాజా నమాజు చేయించారు. (అందులో ఆయన చదివిన దుఆ ఎంత బావుండిం-దంటే నేను) దాన్ని జ్ఞాపకం చేసుకున్నాను. (ఏ శవం ముందు నిలబడి

ప్రవక్త ﷺ ఈ దుఆ చదివారో) ఆ శవం నేనై ఉన్నింటే బావుండేది అన్న తలంపు నాలో వచ్చింది. అదిః **అల్లాహుమ్మగ్ ఫిర్ లహూ వర్ హమ్ హూ వ ఆఫిహీ వత్ ఫు అన్హు వ అక్రిమ్ నుజులహీ వవస్సిత్ ముద్ ఖలహూ వగ్ సిల్ హు బిల్ మాఇ వస్సల్ జి వల్ బర్ద్. వ నఖ్ఖిహీ మినల్ ఖతాయా కమా నఖ్ఖైతస్సౌబల్ అబ్ యజ మినద్దనస్. వ అబ్దిల్ హు దారన్ ఖైరమ్ మిన్ దారిహీ వ అహ్లన్ ఖైరమ్ మిన్ అహ్లిహీ వ జౌజన్ ఖైరమ్ మిన్ జౌజిహీ వ అద్ ఖిల్ హుల్ జన్నత వ అఇజ్ హు మిన్ అజాబిల్ ఖబ్రి ఔ మిన్ అజాబిన్నార్.** (అల్లాహ్! ఈ మృతుని పాపాలను క్షమింపుము. ఇతడ్ని కరుణింపుము. ఇతనికి మోక్షం నొసంగుము. ఇతని పొరపాట్లను మన్నింపుము. ఇతనికి మంచి ఆతిథ్యం సలుపుము. ఇతని సమాధిని విశాల పరుచుము. ఇతడ్ని నీళ్ళతో, మంచుతో. వడగళ్ళతో శుద్ధి పరుచుము. తెల్లని వస్త్రము మురికి నుండి ఎలా శుభ్రపరచబడుతుందో అలా ఇతన్ని పాపాల నుండి శుభ్రపరుచుము. ఇతని (ఇక్కడి) గృహమునకు బదులు (అక్కడ) మంచి గృహము నొసంగుము. ఇతనిని స్వర్గంలో ప్రవేశింప-జేయుము. సమాధి మరియు నరక శిక్షల నుండి రక్షించుము). (ముస్లిం).

## విశేషాలుః

1– జనాజా నమాజులో సూరె ఫాతిహా చదువుట ధర్మం.

2– జనాజా నమాజులో ప్రవక్త ﷺ పై దరూద్ పంపిన తర్వాత శవం కోసం (పైన తెలిపిన) దుఆ చదవాలి.